
మంచిర్యాలఅర్బన్: శ్రీ చైతన్యపాఠశాలలో నృత్య పోటీలో పాల్గొన్న విద్యార్థులు


మంచిర్యాలఅర్బన్: కేంద్రీయ విద్యాలయంలో..


హాజీపూర్‌లో...

ఘనంగా బాలల దినోత్సవం

మంచిర్యాలఅర్బన్/లక్సెట్టిపేట/జన్నారం/భీమిని/బెల్లంపల్లిరూరల్/దండేపల్లి/నెన్నెల/భీమారం/కోటపల్లి/బెల్లంపల్లి/మంచిర్యాల రూరల్(హాజీపూర్): భారతదేశ మొట్టమొదటి ప్రధాని నెహ్రూజయంతి వేడుకలను పురస్కరించుకుని జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆటల పోటీలు నిర్వహించారు. సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించగా పలువురిని ఆకట్టుకున్నాయి. మంచిర్యాల కేంద్రీయ విద్యాలయంలో ప్రిన్సిపాల్ జె.ప్రసాద్ ఆధ్వర్యంలో ఫ్యాన్సీ డ్రెస్ కాంపిటీషన్, డ్రామా డ్యాన్స్‌తో పాటు పలు పోటీలు నిర్వహించారు. నృత్య, నాటక, ఉపన్యాస పోటీలు అలరించాయి. చిన్నారులు తోటి విద్యార్థులకు ఉపాధ్యాయులుగా మారి పాఠాలు బోధించారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన చిన్నారులకు ఉపాధ్యాయులు బహుమతులు ప్రదానం చేశారు. విద్యార్థులకు బాలల దినోత్సవ వేడుకల ప్రాధాన్యతను ఉపాధ్యాయులు వివరించారు. శ్రద్ధగా చదువుకుని ప్రయోజకులు కావాలని ఆకాంక్షించారు. విద్యార్థులు వివిధ వేషధారణలతో హాజరయ్యారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


దాంపూర్‌లో నివాళులర్పిస్తున్న టీచర్


జన్నారం: విద్యార్థులకు బహుమతి అందజేస్తున్న మోహన్‌రెడ్డి


వెల్గనూర్‌లో ఉపాధ్యాయులుగా విద్యార్థులు


భీమిని: ఉపాధ్యాయులతో విద్యార్థులు


లక్సెట్టిపేట: శిశుమందిర్ పాఠశాలలో...


చిత్రలేఖనం వేస్తున్న సీఓఈ విద్యార్థి


కోటపల్లి: నెహ్రూ చిత్రపటానికి నివాళులర్పిస్తూ..


నెన్నెల: ఉపాధ్యాయుల వేషధారణలో చిన్నారులు


బెల్లంపల్లిరూరల్: ఉపాధ్యాయులతో విద్యార్థులు

ఆరు గ్యారంటీలు అమలు చేస్తాం

- మంచిర్యాల కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి ప్రేంసాగర్‌రావు


వేంపల్లిలో ప్రచార ర్యాలీలో ప్రేంసాగర్‌రావు

మంచిర్యాలరూరల్(హాజీపూర్): హాజీపూర్ మండలం వేంపల్లి, పెద్దంపేట, గొల్లపల్లి, బుద్దిపల్లి గ్రామాల్లో మంగళవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఊరూరా ర్యాలీ నిర్వహిస్తూ, ఇంటింటా తిరుగుతూ చేతి గుర్తుకు ఓటు వేయాలని మంచిర్యాల కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ప్రేంసాగర్‌రావు అభ్యర్థించారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ముఖ్యంగా కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీ పథకాలను అందరికీ చేరవేసేలా చూస్తామని చెప్పారు. కాంగ్రెస్‌కు మద్దతుగా నిలవాలన్నారు. ప్రచారంలో పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. వేంపల్లి, పెద్దంపేట, బుద్దిపల్లి గ్రామాలకు చెందిన బీఆర్‌ఎస్ పార్టీకి చెందిన కార్యకర్తలు పలువురు ప్రేమ్‌సాగర్‌రావు సమక్షంలో కాంగ్రెస్‌లో చేరగా వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు.

'నియోజకవర్గ అభివృద్ధికి కృషి'

నస్పూర్: త్వరలో జరగనున్న ఎన్నికల్లో తనను గెలిపిస్తే నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కొక్కిరాల ప్రేంసాగర్‌రావు తెలిపారు. పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో మంగళవారం నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తనకు పదవి ఉన్నా, లేకున్నా అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. పలువురు ఫొటో, వీడియో గ్రాఫర్లు కాంగ్రెస్‌లో చేరగా వారికి ప్రేంసాగర్‌రావు కండువాలు కప్పి ఆహ్వానించారు.

దండేపల్లి: మండలంలోని ద్వారక గ్రామానికి చెందిన పలువురు మంగళవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి మంచిర్యాల కాంగ్రెస్ అభ్యర్థి, కొక్కిరాల ప్రేంసాగర్‌రావు కండువాలు కప్పి ఆహ్వానించారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని కోరారు.


దండేపల్లి: పార్టీలో చేరిన వారితో ప్రేంసాగర్‌రావు


బుద్దిపల్లిలో స్థానికులతో కలిసి అభివాదం


పెద్దంపేటలో మాట్లాడుతున్న ప్రేంసాగర్‌రావు

బీఆర్‌ఎస్‌తోనే సింగరేణి అభివృద్ధి

- మంచిర్యాల బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దివాకర్‌రావు


దొనబండలో బీఆర్‌ఎస్ ప్రచార ర్యాలీ

శ్రీరాంపూర్: బీఆర్‌ఎస్‌తోనే సింగరేణి అభివృద్ధి సాధ్యమని మంచిర్యాల బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దివాకర్‌రావు తెలిపారు. ఎస్‌ఆర్పీ 1 గనిపై మంగళవారం నిర్వహించిన గేట్ మీటింగ్‌లో కార్మికులనుద్దేశించి మాట్లాడారు. సింగరేణి కార్మికులకు కోల్ ఇండియాలో లేని హక్కులను ముఖ్యమంత్రి కేసీఆర్ కల్పించారన్నారు. నాడు జాతీయ సంఘాలు పోగొట్టిన కారుణ్య ఉద్యోగాలను కూడా ఇప్పించినట్లు తెలిపారు. క్వార్టర్లకు ఉచిత విద్యుత్తు, ఏసీ పెట్టుకునే సౌకర్యం కల్పించిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌దేనన్నారు. రూ.10లక్షల ఇంటి రుణానికి వడ్డీ చెల్లింపులు కంపెనీ చెల్లిస్తుందన్నారు. ఇటీవల మందమర్రిలో జరిగిన సభలో ముఖ్యమంత్రి కేసీఆర్ కార్మికులకు మరింత మేలు చేసే హామీ ఇచ్చారన్నారు. బీఆర్‌ఎస్ గెలిస్తే కార్మికులకు పెర్క్స్‌పై పడే ఐటీని కంపెనీ చెల్లింస్తుందన్నారు. దీనివల్ల ప్రతీ కార్మికుడికి నెలకు రూ.5000 వరకు ఐటీ డబ్బులు మిగులుతాయన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే గడ్డం అరవింద్ రెడ్డి, టీబీజీకేఎస్ ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో ఆ యూనియన్ బ్రాంచ్ ఉపాధ్యక్షుడు కేతిరెడ్డి సురేందర్ రెడ్డి, కేంద్ర ఉపాధ్యక్షులు అన్నయ్య, మల్లారెడ్డి, బ్రాంచ్ నాయకులు లక్ష్మణ్, మైపాల్ రెడ్డి, కాశీరావు, కానుకంటి చంద్రయ్య, తొంగల రమేష్, ఫిట్ సెక్రటరీలు ఎంబడి తిరుపతి, గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మంచిర్యాలరూరల్(హాజీపూర్): సంక్షేమ, అభివృద్ధి ఫలాలను అందిస్తున్న బీఆర్‌ఎస్‌కు పట్టం కట్టాలని, కారు గుర్తుకు ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు పిలుపునిచ్చారు. హాజీపూర్ మండలం దొనబండ, ధర్మారంలో బీఆర్‌ఎస్ పార్టీ సభను నిర్వహించడంతో పాటు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే అరవిందరెడ్డి, ఎమ్మెల్సీ భానుప్రసాద్, సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డు సభ్యులు, పలువురు ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

మంచిర్యాలటౌన్: వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీని మరోసారి గెలిపించాలని ఆ పార్టీ అభ్యర్థి నడిపెల్లి దివాకర్‌రావు కోరారు. జిల్లా కేంద్రంలోని సంజీవయ్య కాలనీలో మంగళవారం క్రైస్తవుల ఆత్మీయ సమ్మేళనంను నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.


శ్రీరాంపూర్: మాట్లాడుతున్న దివాకర్ రావు

దండేపల్లి: మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ నాయకులు మంగళవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఎన్నికల్లో మంచిర్యాల నియోజకవర్గ బీఆర్‌ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే దివాకర్‌రావును భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు.

క్లుప్తంగా

ప్రైవేట్ ఐటీఐలో ఫీజులు నియంత్రించాలి

మంచిర్యాలఅర్బన్: ప్రైవేట్ ఐటీఐలో ఫీజులు నియంత్రించాలని తెలంగాణ విద్యార్థి ఉద్యమ వేదిక ఆధ్వర్యంలో మంగళవారం మంచిర్యాల ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపాల్ చందర్‌కు వినతిపత్రం అందజేశారు. నిబంధనలకు విరుద్ధంగా పరీక్ష ఫీజులు వసూలు చేస్తున్న ఐటీఐలపై చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్, జిల్లా అధ్యక్షుడు అభిరామ్ పాల్గొన్నారు.

వరి కోత సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలి


రైతులకు జాగ్రత్తలు తెలియజేస్తున్న ఏవో

చెన్నూర్‌రూరల్: వరి కోతల సమయంలో రైతులు జాగ్రత్తలు పాటించాలని ఏవో కవిత రైతులకు సూచించారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మండలంలోని ఆస్నాదలో వరి కోతలను మంగళవారం ఆమె పరిశీలించారు. వరికోతల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి రైతులకు వివరించారు. కార్యక్రమంలో ఏఈవో సాగర్, రైతులు పాల్గొన్నారు.

17న ఉచిత వైద్య శిబిరం

మంచిర్యాలటౌన్: మంచిర్యాల వాసవిక్లబ్ ఆధ్వర్యంలో ఈ నెల 17వ తేదీన మంచిర్యాల పట్టణంలోని వైశ్య భవన్‌లో ఏషియన్ వాస్క్యులర్ ఆసుపత్రి సహకారంతో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు వాసవి క్లబ్ ప్రోగ్రాం చైర్మన్ సిరిపురం రాజేశ్, అధ్యక్షుడు నల్మాస్ ప్రవీణ్ తెలిపారు. ఐబీ చౌరస్తాలో మంగళవారం ఉచిత మెగా వైద్య శిబిరంపై అవగాహన కల్పించారు. కాలుపాదంలో వాపు రావడం, పుండ్లు, కాళ్లలో, మెదడులో రక్తసరఫరా లేక పోవడం వంటి వాటికి కూడా వైద్య పరీక్షలు ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో వాసవి క్లబ్ రీజియన్ చైర్‌పర్సన్ కొంకుముట్టి వెంకటేశ్వర్లు, కౌట్టి వంశీకృష్ణ, నలుమాసు ప్రవీణ్, ఎర్రం వెంకటేశ్, చిలువేరు మహేశ్ పాల్గొన్నారు.


అవగాహన కల్పిస్తున్నవాసవి క్లబ్ సభ్యులు

కాంగ్రెస్ ఎల్‌డీఎం చెన్నూర్ కన్వీనర్‌గా ముజాహిద్

మందమర్రిరూరల్: కాంగ్రెస్ పార్టీ చెన్నూర్ నియోజకవర్గ లీడర్ షిప్ డెవలప్‌మెంట్ మిషన్ (ఎల్‌డీఎం) కన్వీనర్‌గా మందమర్రి పట్టణానికి చెందిన మహమ్మద్ ముజాహిద్ ఎన్నికయ్యారు. ఆ విభాగం జాతీయ కో ఆర్డినేటర్ అర్షద్ షేక్ నియామకపత్రం అందించారు. ఈ సందర్భంగా ముజాహిద్ మాట్లాడుతూ.. తనకు ఈ పదవి ఇచ్చినందుకు అర్షద్ షేక్‌తో పాటు, పార్టీ అధిష్టానానికి కృతజ్ఞతలు తెలిపారు.

అన్నదానం

మంచిర్యాలటౌన్: కార్తీక మాసం ప్రారంభం సందర్భంగా వాసవీ క్లబ్ మంచిర్యాల వారి ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కేంద్రంలోని ఐబీ చౌరస్తాలో నెల రోజుల నిత్యాన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. మొదటి రోజు దాత ముస్త్యాల శ్రీనివాస్, అశోక్‌లను సన్మానించారు. నెలరోజుల పాటు ఈ కార్యక్రమాన్ని చేపట్టి, నిరుపేదల ఆకలిని తీరుస్తామని క్లబ్ సభ్యులు పేర్కొన్నారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు ప్రవీణ్, కార్యదర్శి వెంకటేశ్, కోశాధికారి మహేశ్, జిల్లా గవర్నర్ చంద్రశేఖర్, వెంకటేశ్, వంశీకృష్ణ, ధనలక్ష్మీ, వైకుంఠం పాల్గొన్నారు.

నేడు రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం

చెన్నూర్: చెన్నూర్ మండల పరిషత్ కార్యాలయంలో 2023 సాధారణ ఎన్నికలలో భాగంగా బుధవారం ఉదయం 11గంటలకు సెక్టోరియల్ అధికారులు, అన్ని రాజకీయ పార్టీల నాయకులతో సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు చెన్నూర్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి సిడాం దత్తు తెలిపారు. సమావేశానికి అబ్జర్వర్ సజ్జన్. ఆర్ హాజరవుతారని పేర్కొన్నారు. సమావేశానికి రాజకీయ పార్టీల సభ్యులు, సెక్టోరల్ అధికారులు సకాలంలో హాజరు కావాలని కోరారు.

అన్ని వర్గాల సంక్షేమానికి కృషి

- బెల్లంపల్లి బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దుర్గం చిన్నయ్య


ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్యకు స్వాగతం పలుకుతున్న బీఆర్‌ఎస్ శ్రేణులు

కాసిపేట: తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి ముఖ్యమంత్రి కేసీఆర్, బీఆర్‌ఎస్ పార్టీతోనే సాధ్యమవుతుందని బెల్లంపల్లి బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దుర్గం చిన్నయ్య తెలిపారు. మండలంలోని కాసిపేట, ముత్యంపల్లి గ్రామాల్లో మంగళవారం ప్రచారం నిర్వహించారు. ప్రచారానికి వచ్చిన ఎమ్మెల్యేకు బీఆర్‌ఎస్ శ్రేణులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నివర్గాల సంక్షేమానికి పాటు పడుతూ, దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్లడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం ఉన్న సంక్షేమపథకాలతో పాటు రైతుబంధు, పింఛన్ పెంపు, గ్యాస్ సిలిండర్ నాలుగు వందలకు అందించడం లాంటి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ప్రజలందరూ బీఆర్‌ఎస్‌కు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాల్సిందిగా కోరారు. అనంతరం కోమటిచేను, కొండపూర్‌లో కార్యకర్తలను కలిసి మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీపీ రోడ్డ లక్ష్మి, జెడ్పీటీసీ చెంద్రయ్య, వైస్ ఎంపీపీ విక్రంరావు, ప్రజాప్రతినిధులు, బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

'బీఆర్‌ఎస్ నాయకుల ప్రచారం'

నెన్నెల: మండలంలోని కుశ్నపల్లి గ్రామంలో మంగళవారం ఎంపీపీ రమాదేవి, జెడ్పీటీసీ శ్యామల, పీఏసీఎస్ చైర్మన్ మేకల మల్లేష్ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే చిన్నయ్యను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సాగర్‌గౌడ్, మండల కో ఆప్షన్ సభ్యుడు ఇబ్రహీం, సర్పంచ్‌లు శివ, తిరుపతి, నీలమ్మ, సత్తమ్మ, నాయకులు సిదార్థరాంమూర్తి, గణపతి, ప్రతాప్‌రెడ్డి, సుగుణయ్య, చీర్ల మొండన్న, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న చిన్నయ్య

గెలిపిస్తే.. అభివృద్ధి చేసి చూపిస్తా

- ఖానాపూర్ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జాన్సన్‌నాయక్

కడెం: ఎమ్మెల్యేగా గెలిపిస్తే ఖానాపూర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి భూక్య జాన్సన్‌నాయక్ అన్నారు. మండలంలోని కొత్తమద్దిపడగ, ధర్మాజీపేట్, కన్నాపూర్, కొండుకూర్, అంబారిపేట్, పాండ్వపూర్, నవాబ్‌పేట్ తదితర గ్రామాల్లో మంగళవారం జాన్సన్ నాయక్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, పార్టీ మండలాధ్యక్షుడు చంద్రశేఖర్, జీవన్‌రెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మండలాధ్యక్షుడు వేణుగోపాల్, ఏఎంసీ డైరెక్టర్ మంగ, సర్పంచ్‌లు శ్రీకాంత్‌యాదవ్, వెంకటేశ్, నాయకులు స్టీఫెన్, లచ్చన్న తదితరులు ఉన్నారు.

ఖానాపూర్: మండలంలోని పలు గ్రామాల్లో బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి భూక్య జాన్సన్‌నాయక్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎర్వచింతల్‌లో ఉపసర్పంచ్ దేవేందర్, వార్డు సభ్యుడు పరమేశ్ తదితరులు బీఆర్‌ఎస్‌లో చేరారు. వారికి జాన్సన్ నాయక్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.


విజయ సంకేతం చూపుతున్న జాన్సన్‌నాయక్

ఉట్నూర్‌రూరల్: బీఆర్‌ఎస్ ఖానాపూర్ అభ్యర్థి జాన్సన్ నాయక్‌ను గెలిపించాలని కోరుతూ మండలంలోని పెర్కగూడ, వేణునగర గ్రామాల్లో వైస్ ఎంపీపీ దావులే బాలాజీ, ప్యాక్స్ చైర్మన్ సామ ప్రభాకర్‌రెడ్డి మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీరాం జాదవ్, బీఆర్‌ఎస్వీ జిల్లా అధ్యక్షుడు ధరణి రాజేశ్, నాయకులు మర్సుకోల తిరుపతి, హరినాయక్, జగ్జీవన్ శ్యాం, రవీందర్, హరీష్, స్వామి, బాబా, శ్యాం, ఆశన్న, మహేందర్, భూమన్న, బల్వంత్, వినోద్ ఉన్నారు.

బీఆర్‌ఎస్‌తోనే గ్రామాల అభివృద్ధి

ఇంద్రవెల్లి: బీఆర్‌ఎస్‌తోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతుందని పీఏసీఎస్ చైర్మన్ మారుతి డోంగ్రె అన్నారు. మండలంలోని సట్వాజీగూడ, బుర్సన్‌పటర్, మర్కగూడ గ్రామాల్లో మంగళవారం ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని అన్నారు. ఈ ఎన్నికల్లో ప్రజలు కారు గుర్తుకు ఓటేసి ఖానాపూర్ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి భూక్యా జాన్సన్‌నాయక్‌ను గెలిపించాలని కోరారు. నాగోబా ఆలయ కమిటీ చైర్మన్ మెస్రం తుకారం, ఎంపీటీసీలు కోవా రాజేశ్వర్, మండల కోఆప్షన్ సభ్యులు మీర్జా జీలానిబేగ్, నాయకులు కోరెంగా సుంకట్‌రావ్, డోంగ్రె గణేశ్, పర్సురాం నాయక్, శివాజీ, ధన్‌రాజ్, బాబు వాగ్మారే, కాలే శివాజీ ఉన్నారు.


మర్కగూడలో ప్రచారం చేస్తున్న నాయకులు

విశ్వబ్రాహ్మణ సంఘం కార్యవర్గం ఎన్నిక

జన్నారం: మండల విశ్వబ్రాహ్మణ సంఘం నూతన కార్యవర్గాన్ని నియమించినట్లు అధ్యక్షుడు కదార్ల నర్సయ్య మంగళవారం తెలిపారు. గౌరవ అధ్యక్షుడిగా కొత్తపెల్లి అశోకాచారి, ఉపాధ్యక్షుడిగా బావండ్లపెల్లి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా నర్సింగోజు శ్రీనివాస్, కార్యదర్శులుగా శేఖర్, శ్రీనివాస్, కోశాధికారిగా కొత్త శ్రీను, అధికార ప్రతినిధిగా దేవరకొండ నరేశ్ చారిలను నియమించినట్లు ఆయన తెలిపారు.


ఎన్నికైన సభ్యులతో అధ్యక్షుడు నర్సయ్య